బ్రహ్మయ్యశాస్త్రి, కాశీభట్ట

పెద్దాపురసంస్థానచరిత్ర విమర్శనము

కాకినాడ, 1918

Record no. 791

Brahmayyaśāstri, Kāśībhaṭṭa

Peddāpurasaṃsthānacaritra vimarśanamu

Kākināḍa, 1918

Record no. 791

బ్రహ్మయ్యశాస్త్రి, కాశీభట్ట.
పెద్దాపురసంస్థానచరిత్ర విమర్శనము / కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిచే విరచింపంబడినది.- 1. కూర్పు.- కాకినాడ : కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి, 1918.
5, xx, 14, 2 p. ;21 cm.
Record no. 791

Brahmayyaśāstri, Kāśībhaṭṭa.
Peddāpurasaṃsthānacaritra vimarśanamu / Kāśībhaṭṭa Brahmayyaśāstricē viracimpambaḍinadi.- 1. kūrpu.- Kākināḍa : Kāśībhaṭṭa Brahmayyaśāstri, 1918.
5, xx, 14, 2 p. ;21 cm.
Record no. 791

పెద్దాపుర సంస్థాన చరిత్ర విమర్శనము

చరిత్ర

శ్రీ

పెద్దాపుర సంస్థాన చరిత్ర విమర్శనము.

ఇది

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిచే

విరచింపఁబడినది.

మఱియును

స్కేప్ అండ్ కోలో ముద్రింపించి గ్రంథకర్తచేఁ

ప్రచురింపఁబడినది.

(మొదటికూర్పు 1,000 ప్రతులు.)

కాకినాడ.

1918.

దీనివెల ప్రతి 1 కి రు 1—4—0. (తపాలాఖర్చుగాక.)



కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి.

విషయసూచిక.

విషయము.			పుట.

విషయము.			పుట.

పీఠిక.

శ్రీమంతంబై సుచరిత్రాఢ్యమగు పెద్దాపుర సంస్థాన చరిత్రము మహారాజశ్రీ వత్సవాయ రాయజగపతి వర్మగారు రచియింపించి దేశమునకును భాషకును గూడ మహోపకార మొనరించియున్న సంగతి యాంధ్రలోకమునం దంతటను విశదమయియే యున్నది. ఈఘన కార్యవిషయములో నేనుగూడఁ గొంతపనియొనర్పఁదలంచి చరిత్రమిది వఱకే రచియింపఁ బడినదిగాన నిఁక దానివిమర్శనమును గావించుపని నాతలపైఁ బెట్టుకొంటిని.

విమర్శనమువలని లాభములు.

లోకమునఁ బ్రజలందు వైద్యులెంతముఖ్యులో గ్రంథకర్తలందు విమర్శకు లంతముఖ్యము. వైద్యులును వైద్యశాస్త్రములును లేకుండిన మానవులు తెలిసియో తెలియకయో స్వేచ్ఛాసంచారముచేసి తమయునికికే భంగముగలిగించుకొందురు. వైద్యుఁడు శ్రమపడి పదార్థ విచారముచేసి యీపదార్థము లిప్పుడు స్వీకరింపఁ దగినవి యియ్యవి యిప్పుడు పనికిరావని నిర్ధారణము చేయుచుఁ బదార్థములఁ దిన్నఁగఁ బుచ్చుకొనలేక ప్రాణముమీఁదికిఁ దెచ్చుకొనినవారికిఁ దగుచికిత్సలఁ గావించి ఖండింపవలసిన భాగముల ఖండించి మండింపవలసినచోట్ల మండించి నీరసులు పుష్టికలిగి యుండుటకుఁ దగు నేర్పాటులుచేసి నరులకు మంచిస్థితిని గలిగించుచుండును. అట్లే గ్రంథవిమర్శకులును శ్రమపడి పదార్థవిచారముచేసి గుణాగుణప్రకటనముచేసియు గ్రంథకర్తలు స్వేచ్ఛాసంచారముచేసి ప్రాణముమీఁదికిఁ దెచ్చుకొనినప్పుడు ఖండన మండనములుచేసియుఁ దగురీతిని గ్రంథకర్తల నిలువఁబెట్టుచుందురు.

కాని దూరాలోచనములేని లోకము వైద్యుఁడు శస్త్రము చేయుననియు వెగటుగలపదార్థముల మ్రింగించుననియు భయపడి వాని బారినుండి తప్పించుకొనఁ బ్రయత్నించి రోగాభివృద్ధి కావించుకొనుచుండును. అట్లే గ్రంథకర్తలును విమర్శకుల బారింబడిన ఖండనము లొనరింతురని జంకుచుందురు. అభివృద్ధికోరువారెప్పుడును నట్లుచేయఁదగినది కాదు. అయినను బ్రపంచస్వభావమును బట్టి గ్రంథకర్తలు విమర్శకులయెడలఁ గృతజ్ఞులై యుండుటకు మాఱుగా వారిసి శత్రువులనుగా భావించి నిందించుచుందురు.

సంస్థాన చరిత్రకారుల వాదము.

ఆ కారణముచేతనే పెద్దాపుర సంస్థాన చరిత్రకారులు తాము వ్రాసిన చరిత్రముయొక్క ద్వితీయముద్రితప్రతి నీక్రిందిరీతిగా విమర్శక నిందతోఁ బ్రారంభించిరి:—

"ఏదియయిన నొక కార్యమును జేయుట యాక్షేపణములు చేయునంతసులభముకాదు. భాషలో నక్షరము లున్నంత వఱకు నోరున్నంతవఱకు హేళనకు కొరతయుండదు, కార్యములు చేయఁగలవారు దక్కువగాని యధిక్షేపణములుచేయువా రధికముగ నుండుట ప్రపంచ స్వభావము. లోకవిరుద్ధము మాత్రముకాదు."

విమర్శకులపై వీరికాగ్రహము కలుగుటకు హేతువు లేకపోలేదు. ఈక్రింది వాక్యములలో వీరు దానిని సువ్యక్తముచేసిరి:—

"ఆకారణముచేతనే పెద్దాపుర సంస్థాన చరిత్రముయొక్క ప్రథమముద్రణప్రతి కొన్నియధిక్షేపములకు లోనైనది.. అంతమాత్రముచేత నేను నిరుత్సాహపడు వాడనుగాను. చాలమంది విద్యార్థులు నాకుఁ బ్రోత్సాహమునే కలిగించియున్నారు."

తామెంతయో శ్రమపడి వ్రాసినగ్రంథముపై నధిక్షేపములు

వచ్చిన కారణమున వీరినిందతో గ్రంథమును బ్రారంభించిరి. వీరిగ్రంథమును విరచించుటలోఁ జాలశ్రమతీసికొనిన మాటసత్యము. సరియైనసంస్థానచారిత్ర మిదివఱకు వ్రాయఁబడియుండలేదు. రామవిలాసాదులు కలవుగాని యయ్యవి ప్రౌఢైక వేద్యములగు పద్యకావ్యములగుటచేత నాంధ్రలోకమున కంతగా నుపయుక్తములు కాకయున్నవి. 'కైఫీదులు' మున్నగునవి యున్నను నవి సరియగుభాషలో లేకున్నవి. అదిగాక వానియందుఁ జరిత్రాంశములు వరుసగా గుదిగుచ్చియుండలేదు. కాన వానివలనిలాభ మంతగాలేదు. స్థానికచారిత్రములు కలవుగాని యవి సవిమర్శకముగా వ్రాయఁబడినవిగాక సత్యాసత్యముల తోడను నసందర్భములతోడను నిండియుండుటచే నిక్కమగు చారిత్రమును దెలిసికొనుటకివియు బాగుగా సాయపడుటలేదు. హూణపండితులును హూణభాషావేదులగు స్వదేశస్థులును వ్రాసిన చారిత్రములు కొన్ని కలవుగాని యయ్యవి యాంధ్రులకు సువేద్యముగాని హూణభాషయందుండుటచే నంతగా నుపయోగకరములు కాకున్నవి. అదిగాక యవి చాలసంగ్రహముగాఁగూడనున్నవి. మృదుమధురాంధ్రమున వ్రాయఁబడిన విపులచారిత్ర మిదివఱకులేదు. ఈకొఱంతను మన పెద్దాపురసంస్థాన చరిత్రకారులు కొంత తీర్చివేసిరి. ఇదివఱకున్న గ్రంథముల నన్నిటిని సమీకరించి వీరు విపులమగు చారిత్రమును వ్రాసిరి. ఇది చాలశ్లాఘాపాత్రమగు ఘనకార్యము. ఇట్టివారిని నిరుత్సాహపఱచుట యనుచితము. తమ్మెవ్వరో నిరుత్సాహపఱచినట్లు వీరువ్రాసిరి.

పరికించి చూడ నాక్షేపకులుకూడ నంతగా నింద్యులుకారు. చరిత్రకారులకిది ప్రథమ ప్రయత్నమగుటను, లేత వేఁడిరక్తము దేహమునిండ వ్యాపించుచున్న పిన్నలగుటను దెలిసియును దెలియకయును నాక్షేపార్హములగు నంశములఁ గొన్నింటిని దమ మొదటి కూర్పులో వీరు కూర్చియున్నారు. రెండవకూర్పున వానిని జాలవఱకు సవరించు

కొనినను వ్రాఁతవైఖరి యింకను సరియగుమార్గమునఁ బడకుండుటచేఁ జరిత్రకారులకును లోకమునకును గ్రంథమునందలి దోషములు బోధపడుటకై వాసనిందు సంగ్రహముగాఁ దెల్పుచున్నాఁడను.

ఆత్మోపకర్షాసక్తి-పరాపకర్షాభిలాషయును.

1. చరిత్రకారులందు నాత్మోపకర్షాసక్తి చాల కాన్పించుచున్నది. ''ఆంధ్రచరిత్రపఠనమే మమ్మీగ్రంథరచనకు దింపినదని తలంపవగును'' అని వీరు పీఠికలో వ్రాసికొనిరి. తమ్ముఁ దాము మేమనుకొనుటలో నంతగా సారస్యములేదు క్షత్రియులందు 'మే'మనుకొను నాచారముకలదు గాన నిది పూర్వాచారమేయందుమన్నను 'మే'మనుకొని యూరకుండక యారీతిని వ్రాసికొనుట కొకవెఱ్ఱిసమాధానమునుగూడ వీరుచెప్పిరి.

''క్షత్రియసోదరులారా! ఆంధ్రమహాజనులారా!!

''మేమీగ్రంథమునందు బహువచనప్రయోగము చేసియుంటిమి. వివిధగ్రంథసాహాయ్యముతో వ్రాయబడిన యిట్టి చరిత్రగ్రంథములయందు బహువచనప్రయోగ మావశ్యకమను నభిప్రాయులమై యటుల నుపయోగించితిమని మామొదటివిన్నపము.''

దీనింబట్టి తమప్రయోగమును దామే యాక్షేపించుకొని తిరుగ సమాధానము చెప్పఁకొనవలసివచ్చినదని తెలియవచ్చుచున్నది. ఇఁకఁ జెప్పినసమాధానముమాత్రము యుక్తియుక్తముగాలేదు. ఏమన వీరు పీఠికయందు 'మే'మని వాడుకొనిరిగదా యదియును బహుగ్రంథసాహాయ్యముతోడనె వ్రాయఁబడినదా? అదియటుండఁ బూర్వగ్రంథసాహాయ్యములేక గ్రంథము వ్రాయువారెవరు? వీరుతలంచినరీతిగాఁ దలంచుచో గ్రంథకర్తలెల్లరును మేమనుకొనఁదగినదేకదా! కాన వీరు చెప్పిన సమాధానమునందు సారస్యములేదు. ఈవ్రాఁత యాంధ్రసా

హిత్యపరిషత్పత్రికలో నధిక్షేపింపఁబడినది. అది యసూయచేవచ్చినది కాదు. రెండవకూర్పున వీరీదోషమును దొలఁగించుకొనిరి. అదిస్తవనీయము.

2. పెద్దాపురసంస్థానమును బరిపాలించిన మహారాజులు మహమ్మదీయప్రభువులనుండి పొందిన ''జగపతి'' బిరుదమును దమశాఖలోని వారికెల్లరకు వాడుకొని సంస్థానపురుషుల కత్యంతసన్నిహితులై దాయాద్యముంబట్టి సంస్థానము ననుభవించినవారి కీబిరుదము లేకుండఁజేసి ''శ్రీ వత్సవాయ సూరపరాజుగారు రాజ్యమునకువచ్చిరి'' అని వ్రాసిరి. తమకుటుంబస్థుల వీరు జగపతిమున్నగు బిరుదులతోఁ బిలుచుకొనినఁ బిలుచుకొందురుగాక. సంస్థానమును బరిపాలించినట్టియు జగపతిబిరుదమును సంపాదించినవారికి సన్నిహితజ్ఞాతులైనట్టియు శ్రీ సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారిని సూరపరాజుగారని వ్రాయుట యుచితమా ? ఇది గ్రంథకర్తలకుఁగల పరాపకర్షాభిలాషను దెల్పుచున్నది.

3. సంస్థానము తమకుఁ జెందకపోయినను సంస్థానస్థుల వంశవృక్షములోఁ దమముత్తాతగారిని వీరెక్కించి సంస్థానస్థులగు సూర్యనారాయణ జగపతిరాజుగారిని దత్సంతతివారిని నందుదాహరించుట మానిరి. ఇది హాస్యాస్పదమగు నంశముకాదా? గ్రంథకర్తగారి శ్రేయస్సుకోరువారెవ్వరైన దీనిని హర్షింతురా? కాన గ్రంథకర్తగారి శ్రేయోభివృద్ధికయియే యీగ్రంథముపై నాక్షేపములు పుట్టినవి. ఈలోపమునుగూడ వీరు రెండవకూర్పునఁ గొంత దిద్దుకొనిరి. ఇంతయేల? వీరు వ్రాసిన గ్రంథమునుబట్టి పెద్దాపురసంస్థానమునందుఁ బ్రజలకున్న గౌరవబుద్ధి కొంతతగ్గునవస్థ తటస్థించినది. వీరు వ్రాసినవ్రాఁత నంతనుబట్టి చూచిన సంస్థానము దుష్టమార్గముచే సంపాదింపఁబడినదనియు నింద్రియలోలుపత్వాదుల మూలమునను జ్ఞాన శూన్యతవలనను నయ్యది క్షీణించినదనియుఁ దేలుచున్నది. సంస్థానాధిపతుల నిందపాలుచేయునంశ

ములనెవరెట్లు వ్రాసినను వానినెల్ల వీరు తమగ్రంథరాజములో న క్కించిరి. సంస్థానపురుషులకు గౌరవమును దెచ్చునంశములఁ బూర్వులు గ్రంథస్థములుచేసి యుంచినను వానిని శంకింపఁజొచ్చిరి. ఇందులకొక యుదాహరణము నిచ్చెదను. సంస్థానసంపాదనమును చతుర్భుజ తిమ్మ రాజుగారు సంపాదించుటలో మోసమున్నదని నిన్నమొన్నటి పాశ్చాత్త్యు లు వ్రాసిరి. మనగ్రంథకర్తలెవరును వ్రాసియుండలేదు. మనవారాయ న నుత్తమగుణములు కలవానినిగా వర్ణించిరి. ఇవి పురాతన లేఖనము లు. మోసగాఁడని వ్రాసినవి నవీనములు నాధారశూన్యములునై యున్న వి. అయినను మనవారి వ్రాఁతలద్రోసివేసి వత్సవాయ వంశస్థులగు పెద్దలుచెప్పుమాటలు కావని, పాశ్చాత్త్యులు వ్రాసిన నిరాధారపు వ్రాఁతలనే శిలాక్షరములుగాఁగొని చరిత్రకారులుగూడ సంస్థానసంపా దకుల నిందాపాత్రులనుజేయు వ్రాఁతలే వ్రాసిరి. ఇట్టివనేకములు కల వు. మఱియును బూర్వగ్రంథమగు రామవిలాసములో నీచతుర్భుజ తి మ్మరాజుగారు పేరుమహమ్మదుఖానునిచే ఖడ్గాములఁ బరాక్రమమున కు బహుమతిగాఁ బొందినట్లు తెల్పఁబడి యున్నది. హయాంభాషయం దు మనవారిచే నిదివఱకు వ్రాయఁబడిన గ్రంథములందుఁగూడ నీయం శము వ్రాయఁబడియున్నది. కాని చరిత్రకారులు దీని నంగీకరింపమ నిరి. పేరుమహమ్మదు కాలమునకును నీతిమ్మప్రభుని కాలమునకును వ్యత్యాసమున్నదని తమకుఁ దోఁచినదంట! అందుమూలముచే నీవిశే షమును వీరంగీకరింపరంట! ఈప్రభువులకాలము సరియైనది తమకు లభింపలేదనియు స్థానికచారిత్రములందీఁబడియున్న కాలములు నమ్మఁ దగినవి కావనియు మరలఁ దామే వ్రాసిరి. ఇట్టివారితప్పుకాలముల నాధారముచేసికొని పూర్వులు వ్రాసియుంచిన విషయముల నెట్లుఖండిం పఁగలిగిరో! ఇట్టిదోషములఁ గొన్నిటిని రెండవకూర్పులో వీరు దిద్దు కొనిరి. కాని మఱికొన్నిటిని దిద్దుకొని యుండలేదు. గ్రంథమువ్రాయు

ట కిదిప్రథమ ప్రయత్నమగుటచేతనైననేమి మఱియేయితరకారణము చేతనైననేమి సవరింపఁబడఁదగిన యంశములు కొన్ని గ్రంథమునందుఁ బడినవి. దోషములున్నప్పుడు వానిపై నాక్షేపములు పుట్టుట యుచిత మేకదా. ఆయాక్షేపములు వీరికి మేలునే చేసినవి. ఇంతత్వరలో ద్వితీ యముద్రణమును గలిగించినవి యీయాక్షేపములే కాని విద్యాధికులు చేసిన స్తుతిపాఠములు కావు. విమర్శకుల విమర్శనౌషధము శ్రుతిపుట ముల ద్వారముగా లోని కెక్కుటచేతనే గ్రంథము కొంత బాగుపడి నది. వీరి ద్వితీయముద్రణము విమర్శనములవలని లాభమునే వెల్లడిం చుచున్నది.

కొందఱు గ్రంథము వ్రాయుట కష్టముగాని దానిపై విమర్శన ము వ్రాయుట కష్టముకాదని తలంచుచున్నారు. తమపీఠికలో మన గ్రంథకర్తలును నీయభిప్రాయమునే తెల్పిరి. విమర్శనము వ్రాయుట గ్రంథము వ్రాయునంత కష్టసాధ్యము కాకపోయినఁ బోవచ్చును గాని విమర్శనము వ్రాయుటలోఁగూడఁ దత్తుల్యకష్టమున్నది. గ్రంథకర్తవలె నే విమర్శకుఁడును జాల శ్రమపడి విషయపరిశోధనమొనర్చి సత్యాసత్య నిర్ధారణము చేయవలసి యుండును. కావున విమర్శనము లంతగాఁ దీసి వేయఁదగినవి కావు.

విమర్శనము లెప్పుడును గ్రంథమునందున్న విలువను దగ్గింపవు. గ్రంథమునంగల విలువ యెంతో దానిని లోకమునకు సువ్యక్తము చే యును. నిక్కమగు సారముగలవస్తువుల విమర్శనము చేసినకొలఁది విశేష ముత్పన్నమగుచుండును. సారహీనములగువాని పై వచ్చిన విమర్శనము వానినిస్సారతను మఱింత వెల్లడించును.

పెద్దాపుర సంస్థానచరిత్రరత్నముయొక్క వన్నె హెచ్చువలయు నను తలంపుననే దానిని నేను సానఁబట్టుచున్నాను గాని దాని విలువ ను దగ్గించుటకుఁ గాదు, దోషరహితములైన రత్నములు కర్ణాభరణము

లైనప్పుడే మన చరిత్రకారులు వ్రాసిన దేశాభ్యుదయము లభించును గాని దోషయుక్తములగు త్రాసములు కర్ణాభరణములైన నభ్యుదయమునకు మాఱుగా హాని కలుగును. కావుననే చరిత్రకారులే మొదటి కూర్పునకు వ్రాసిన పీఠికలో నిట్లువ్రాసిరి:—

“మనపూర్వు లిట్టిఘనకార్యములు చేసిరి.” “అట్టి పౌరుషపరాక్రమముల గన్పఱచిరి.” “ఆరీతి దానములను చేసిరి.” “ఈరీతిభోగముల ననుభవించిరి.” మున్నగు సంశములు జరిగినవి జరిగినట్లుగా వెల్లడించుటవలన అధోగతిపాలైన జాతులు లేక సంఘములు తెలివి దెచ్చుకొని తమతప్పులను దిద్దుకొని తమపూర్వుల మార్గము ననుసరించుటకు యత్నించును.”

ఉన్నవి యున్నట్లు వెల్లడింపవలెననియు నట్లు చేసిననే యభ్యుదయము కలుగుననియు వీరు పీఠికలో వ్రాసి తుదకు గ్రంథము వ్రాయుటలో నీయంశము మఱచిపోయి కొన్నితావుల నున్నవి లేనట్లును లేనివి యున్నట్లును వ్రాసియున్నారని చెప్పవలసి వచ్చినందులకుఁ జాల విచారముగానున్నది. జీర్ణమగుచున్న పెద్దాపుర సంస్థానచారిత్రమును వ్రాసి లోకాభ్యుదయమును గలిగింతమనుతలం పొక్కటియే వీరి నీఘనకార్యమునకుఁ బ్రేరేపించినట్లు కాన్పింపదు. వీరి వ్రాఁతయొక్క గమనికంబట్టి చూచిన స్వకుటుంబౌన్నత్యము లోకమునకుఁ దోఁపఁజేయుట ప్రధానోద్దేశముగాను దానికిఁ దోడుగానుండుటకై పెద్దాపురమునఁ బరిపాలనముచేసిన వత్సవాయవారి చారిత్రమును దెల్పుటకూడ వీరు రెండవ యుద్దేశముగాఁ దీసికొనినట్లు లోకులు తలంచుచున్నారు. వీరి యుద్దేశము మంచిదే కావచ్చును గాని వ్రాఁతయొక్క గమనిక చదువరులకు మఱియొకలాగున దోఁపఁజేయుచున్నది.

వీరిప్రధానోద్దేశము పెద్దాపురమునఁ బరిపాలనముచేసిన వత్సవాయ వారి చరిత్రము వ్రాయుటకాదని వీరిమొదటిపీఠికయే తెలుపుచు

న్నది. కావుననే గ్రంథమునకు మొదట నొకనామమునుంచి కొంతగ్రంథమచ్చుపడిన తరువాత మరల ఆనామమును దీసివేసి యింక నొకనామమును బెట్టి యట్లు గ్రంథనామములను మార్చుటకుఁ బిచ్చి హేతువులను జెప్పియున్నారు. గ్రంథనామము మార్చుటంగూర్చి యిట్లు వ్రాసియున్నారు.

“మేమీగ్రంథమునకు వత్సవాయ సంస్థానచరిత్రమని పేరుపెట్టవలెననుకొంటిమి. కాని వత్సవాయవా రనేకస్థలములలో నాయాకాలములయందుఁ బరిపాలించినటుల యిటీవల గాన్పించుటచేత ప్రథమపుటయం దటులముద్రింపించియుఁ బెద్దాపురసంస్థానచరిత్రమను ద్వితీయ నామకరణ మొసంగితిమి.”

పేరుమార్చుటకు వీరు చెప్పినదే కారణమగునెడల పెద్దాపురసంస్థాన చరిత్రమనుటకును వలనుపడదు. మొదటిపేరుంచిన వత్సవాయ సంస్థానములన్నియు వర్ణింపవలసి వచ్చునెడల రెండవపేరుంచిన పెద్దాపురమునం బరిపాలన మొనరించిన సంస్థానముల చరిత్రములన్నియు వర్ణింపవలసివచ్చును.

పెద్దాపురమునఁబాలించిన సంస్థానములు.

వత్సవాయవారు పెద్దాపుర... యి
తరసంస్థానము లాపురిని బాలించియు...
యీపురిని మొదటఁబాలించినవాఁడు పెద్ద...
యీపురనామము వెలయుచున్నది. ఈపాత్రులు...
యంశమును దవతీసంవరణ మిట్లు తెల్పుచున్నది.

సీ. ప్రథమదిక్కున నెడ్డిపాత్రిసామంతుల
ధట్టించి కంబము • మెట్టుకొనియె.”

ఈపాత్రులు గజపతుల ప్రతినిధులు. వారిపక్షమునఁ బరి...

లనమొనరించినవారు. తరువాత గజపతివంశస్థులెవచ్చి పెద్దాపురమునఁ బరిపాలనముచేసినట్లు కాన్పించుచున్నది. ఈయంశము కవులచరిత్రము నందిట్లు తెలుపఁబడియున్నది.

ఏనుఁగు లక్ష్మణకవిచరిత్రములో,

"ఈకవిపూర్వుల యింటిపేరు పైఁడిపాటివారయినను సింగన్న వంశజులలో నొకఁడగు జలపాలామాత్యుఁడు పెద్దాపురసంస్థానాధీశ్వరుఁడగు గజపతిరాజుచే నేనుఁగును బహుమానమందుటచే నప్పటినుండియు నేనుఁగువారని మాఱినది. ఈయంశమే సుభాషిత రత్నావళ్యవతారికలో నిట్లు చెప్పఁబడినది.

"గీ. గజపతిక్షితిభర్త చే గజముతోడ, నగ్రహారము లతఁడుపరిగ్రహించె
నెలమి నేనుఁగువారన్న యింటిపేరు, గలిగె నతనికి గజలాభగరిమవలన."


అటుపిమ్మట రెడ్లీపురిని బరిపాలించిరని పెద్దాపురసంస్థానచరిత్రమే చెప్పుచున్నది. ఆపై వత్సవాయ తిమ్మరాజు బహద్దరుగారి పాలనములోనికి వచ్చినది. కానఁ బెద్దాపురసంస్థానచరిత్రమనిన నీసంస్థానములన్నిటినిగూర్చి వివరముగా ముచ్చటింపవలసియుండునుగదా. కాన రెండవ పేరుమాత్ర మెట్లుసరిపడిన...

స్థానచరిత్రమనిన వత్సవాయసం
...న్నెల్లఁ బూర్తిగా వర్ణించితీరవలయు
తెలిసినంతవఱకుఁ దెలిపి మిగిలినసం
...న రెండవకూర్పున వానిని గూర్తుమని వ్రాయ
...ర్యవంశమును వర్ణింపనెంచిన కాళిదాసు సూర్యా
...టిని వర్ణించెనా? రఘువంశమునంతయునైన వర్ణించెనా?
అయినను రఘువంశనామము చెల్లెఁగదా. ఇంకను బెద్దాపు
నచరిత్రమని పేరుమార్చిరిగదా. ఆసంస్థానచరిత్రమునంతను

బూర్తిగా వ్రాయఁగలిగిరా? రెండవకూర్పున లేనిసంగతుల నెన్నిటిని జేర్చిరి. ఉన్నవాని నెన్నిటినిదీసివేసిరి. ఆరీతినే వత్సవాయసంస్థాన చరిత్రమని పేరుపెట్టియెయున్నారుగానఁ దమకుఁ దెలియవచ్చిన సంస్థానములన్నింటి నందు వర్ణింపవచ్చును. మిగిలినవానిని దరువాతఁ జేర్పవచ్చును. కాన చరిత్రకారులు పేరుమార్చుటకై చెప్పినకారణము సరిగాలేదని పలువురు తలంచుచున్నారు. కాన వత్సవాయ సంస్థానచరిత్రమని మొదట పేరుపెట్టి కొన్నిపుట లాపేరితో ముద్రింపఁబడినతరువాత నాపేరును దీసివేసి యింతలోఁ బెద్దాపురసంస్థాన చరిత్రమనుటకువేఱొండు కారణమున్నదనవలెను. వత్సవాయ సంస్థానచరిత్రమనిన కొత్తాముసంస్థానముకూడ వర్ణింపఁబడవలసి వచ్చునను తలంపుతో ఆపేరును దీసివేసిరనియుఁ దమవారి కాశాభంగమును గలిగించిన కొత్తామువారిని వర్ణింప వీరికంతగా నిష్టములేదనియుఁ గొందఱు తలంచుచున్నారు. వీరి వ్రాఁతవైఖరిని బరికింప వీరికట్టి పిచ్చియూహాకలదేమోయని తోఁచుచున్నది. అందుల కీక్రింది యంశములు కారణములు.

1. రాయజగపతిరాజు బహద్దరుగారి రాణుల పరిపాలనానంతరమున నప్పటికి మిగిలియున్న పెద్దాపురపు సంస్థానమంతయును కొత్తాము పాలకులగు సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారి వశమైనది. వీరీసంస్థానమునంతను గొంతకాలము పరిపాలించిరి. దొరతనమువారియప్పులక్రింద మరల నాపెద్దాపుర సంస్థానమంతయు వేలము వేయఁబడినది. ఏమైననేమి కొంతకాల మీకొత్తాము సంస్థానాధిపతులు పెద్దాపుర సంస్థానమును గూడఁ బాలించిరి. కాన నిట్టివారిని బెద్దాపురసంస్థానాధిపతుల వంశములోనిచ్చి తీరవలయునుగదా. సంస్థానమును సంపాదించిన మూలపురుషుల కుటుంబములోనివారై సంస్థానమును బొంది దానిని గొంతకాలము వఱకుఁ బరిపాలించిన వారైన సూర్యనారాయణజగపతిరాజు బహద్దరుగారి నావంశవృక్షములోనిచ్చియేయుండలేదు.

2. ఇట్లు సంస్థానమును బరిపాలించిన వారిపేరు నీయకపోవుట యే కాక సంస్థానము నావంతయుఁ బొందియుండని తమ ముత్తాతగారి నావంశవృక్షములో నిచ్చి యంతటితో దానిని బూర్తిచేసిరి. అందుఁ దమ ముత్తాతగారి నామమును బెద్దయక్కరములతో ముద్రించుకొనిరి. తుదిని "నోటు" అని వ్రాసి చిన్నయక్కరములతో సూర్యరాయణ జగపతిరాజు బహద్దరుగారిని గూర్చి కొన్నిమాటల వ్రాసిరి. ఆవైఖరి చదువరులకు బోధపడుటకై వంశవృక్షములోని తుదిభాగము నీక్రింద నిచ్చుచున్నాను.



"నోటు:—శ్రీ బుచ్చి బంగారయ్యగారి యనంతరముననే భీమవరపుకోట శ్రీవత్సవాయ సూరపరాజుగారు రాజ్యమునకువచ్చిరి."

ఇందు శ్రీకారయుక్తులై పెద్దయక్కరములతో శోభించుచున్న వేంకట జగపతిరాజుగారే మన చరిత్రకారుల ప్రపితామహులు.

5. పైనుదాహరింపఁబడిన రాయజగపతిరాజు బహద్దరుగారి పట్టమహిషి లక్ష్మీనరసయ్యమ్మదేవిగారు. భర్తగారి యనంతరమున వీరు రాజ్యము నేలిరి. భర్తగారి యాజ్ఞానుసారముగా 6 అంకెతో 5 అంకె గల శ్రీవేంకట జగపతిరాజుగారి క్రిందనున్న తిమ్మజగపతిరాజు బహద్దరుగారిని బెంచుకొనిరి. వీరిని దత్తకులనుగా దొరతనము వారంగీకరిం

చి వీరిపక్షముననే తాము పరిపాలనము చేసిరి. ఇంతలో దైవవశమున వీరు స్వర్గస్థులైరి. వీరి యనంతరమున లక్ష్మీనరసయ్యమ్మదేవిగారును బరమపదించిరి. పిమ్మట రెండవరాణిగారగు బుచ్చి సీతయ్యమ్మ దేవిగారు రాజ్యమునకు వచ్చిరి. ఆకాలమునఁ దమ ముత్తాతగారిని వారు పెంచుకొనిరఁట! కాని యీస్వీకారము రద్దయిపోయెనఁట! ఆకారణముచేతనే కాఁబోలు స్వీకారము రద్దయినవారు శ్రీకారయుక్తులై పైన విరాజిల్లుచున్నారు. అందఱి యంగీకారమును బడసిన స్వీకారముగల తిమ్మజగపతిరాజు బహద్దరుగారు శ్రీకారశూన్యులై యడుగున నుండిరి. వీరు గ్రంథకర్తగారి కటాక్షమునకుఁ బాత్రులు కాలేకపోయిరి. వీరిని బట్టమహిషిగారు మొదటఁ బెంచుకొనినను నడుగున 6 వ వారై యుండిరి. తరువాత రాజభార్యలలో మఱియొకరు పెంచుకొనిరను కారణమున శ్రీవేంకట జగపతిరాజుగారు 5 వ వారై పైన శోభింపఁజొచ్చిరి. ఇది పెద్దవింతకదా.

4. ఇంకను జరిత్రమును నిట్లే యున్నది. పైనుదహరింపఁబడిన రాయ జగపతిరాజు బహద్దరుగారి చరిత్రమైన తరువాత నొకయడ్డుగీత గీసివేయఁబడినది. పిమ్మట "రాణులపరిపాలన" అను శీర్షికతో గ్రంథము ప్రారంభింపఁబడి రెండుపుటలలోఁ బట్టమహిషియగు శ్రీ లక్ష్మీ నరసయ్యమ్మ దేవిగారి చరిత్రము ముగింపఁబడినది. పిమ్మట "శ్రీబుచ్చి సీతయ్యమ్మదేవిగారు" అనుశీర్షికక్రిందను "పెద్దాపురము హవేలీలోనున్న రాజుల వంశావతారక్రమము" నను శీర్షికతో గ్రంథము ప్రారంభింపఁబడి గ్రంథకర్తగారి కుటుంబ మంతయు విరివిగా వర్ణింపఁబడినది. ఇందులో శ్రీకారములు రాజాబిరుదములు జగపతిబిరుదములు మిగుల శోభించుచున్నవి. పిమ్మట "సంస్థానముయొక్క క్రీ॥శ॥ 1787 వ సంవత్సర తదనంతర వృత్తాంత" మను శీర్షికక్రింద సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారి పరిపాలనము నధిక్షేపించు వాక్యములు రెండుపుటలవఱ

కును గలవు. సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారి పరిపాలన మను శీర్షికయే లేదు.

ఈ వరుసనంతను బరికించిచూచిన గ్రంథకర్తగారికి కొత్తామువారిని వర్ణింప నిష్టములేదని స్పష్టపడుచున్నది. అది యటుండనిండు. ఈ సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారిని జేయవలసిన యధిక్షేపమంతయును జేసినతరువాత నీక్రింది వాక్యరత్నములు శోభించుచున్నవి:—

„ఇటీవల గోదావరిజిల్లా కలెక్టరు వి. ఏ. బ్రాడీ దొరవారు ఎందఱుకోరినను నిరాకరించి శ్రీబుచ్చి సీతయ్యమ్మాదేవిగారి పౌత్రులయిన * శ్రీ రాయజగపతిరాజుగారి కిచ్చుట న్యాయమని స్థిరపరచి జిరాయితీ రేటు కట్టి కోటభూమి నంతయు వారిస్వాధీనముచేసి యున్నారు. నాటినుండియుఁ గోటభూమి వారి యనుభవమున నున్నది. ఈ కోటభూమి యిప్పుడు వ్యవసాయమున కుపయోగింపఁబడుచున్నది"

తాము హవేలీరాజులమని కోటభూమి యితరుల నిరాకరించి శ్రీ బుచ్చి సీతయ్యమ్మ దేవిగారి పౌత్రులైన తమకే పైవారు చెందఁజేసిరని తెల్పుకొనుటనుబట్టి తామే పెద్దాపుర సంస్థానమునకు ముఖ్యదాయాదులమని తెల్పుకొన నిచ్చ గ్రంథకర్తగారి కున్నట్లు పొడకట్టుచున్నది. ఏమైన నేమి కొత్తామువారిని గొంచెము దూరమునకు లాగివేసియుఁ దమ్మును సంస్థానమునకు దగ్గరగాఁ బెట్టుకొనియును దమ్మునే సంస్థానపురుషులని లోకు లనుకొనఁజేయవలయునను నూహ వీరికున్నట్లు సూచనములు కలవు.

లోకు లనుకొనుదానికిని వీరు వ్రాసినదానికిని సరిపడిన దనుట

* దత్తస్వీకారము కొట్టివేయఁబడుటచేతఁ గాఁబోలు శ్రీ బుచ్చిసీతయ్యమ్మదేవిగారి పౌత్రులని వ్రాసిరి. స్వీకారము చెల్లఁదగినదగుచో శ్రీ రాయజగపతిరాజు బహద్దరుగారికి పౌత్రులగుదురుకదా, వారిభార్యకుమాత్రమే కానేల !

కై నేనీ సంగతుల నెత్తితిని. రెండవకూర్పులో వీరు కొత్తామువారిపై వ్రాసిన యధిక్షేపవాక్యములను దీసివేసికొనిరి. మొత్తముమీఁద నింకను వెఱ్ఱివ్రాఁతలు కొన్నికలవు. రెండవకూర్పునందుఁ గూడ నిట్టి గారడీలు కలవు. రెండవకూర్పునఁగల వంశవృక్షములో 6 వ పురుషులు తమ ముత్తాతగారు. 7 వ పురుషులు తమ తాతగారు. 8 వవారు తాము. (9) సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరుగారు. ఇది పిచ్చివ్రాఁత కాదా. వీరికి వత్సవాయవారిలోఁ దమకుటుంబమే మిక్కిలి ఘనమైనదనుకొన నిచ్చ చాలకలదు. ఈ యంశమును తాము సంపాదకులుగా నుండి రచియింపించిన „ శ్రీ దేవి " యనునవల చాటుచున్నది:—

„పెద్దాపుర సంస్థానమునందున్న రాజకుటుంబములలో నెల్ల శ్రీ వత్సవాయ గోపరాజుగారి యొక్కయు, ప్రస్తుతము పెద్దాపురమునందున్న గండ్రేడు వత్సవాయవారియొక్కయు కుటుంబములే పురాతనమైనవియు బహుప్రసిద్ధిఁ జెందినవియు నైయున్నవి."

ఇందులో గండ్రేడు వత్సవాయ వారనఁ దాము. శ్రీవత్సవాయ గోపరాజుగారి కుటుంబమనఁ దమ కత్యంత సన్నిహిత కుటుంబము. ఈరెండు కుటుంబములే ప్రసిద్ధికలవియంట ! సంస్థానపరిపాలకులలోని వారై దొరతనమువారివలన „తౌజీ" పుచ్చుకొనిన వత్సవాయవారి పెద్దాపురమునఁ గలరు. వారినెల్లర విడిచి మన చరిత్రకారులు ప్రకటించిన శ్రీదేవి తమశాఖనే పొగడుచున్నది. ఇది వీరికున్న యాత్మస్తుతిపరాయణత్వమును వెల్లడించుచున్నది. ఇది వీరికిఁ దోడి వత్సవాయవారిలోఁ గూడఁ దమరే ఘనతగల కుటుంబమని తెల్పుకొన నిచ్చ గలదని తెల్పుచున్నది.

వీరి సన్నిహితత్వవిశేషము.

ఇంకను గోటభూమి (దున్నించుటకు) తమకే జిరాయితీ రేటు

కట్టి దొరతనమువ్వారిచ్చియున్నారంట! ఇది సన్నిహితతత్వలక్షణమంట!! మహారాజ్యవైభవము ననుభవించిన యాకోటభూమిని పెద్దాపుర సంస్థానపాలకుల దివ్యసౌధములచే నొప్పిన కోటభూమిని తామే యిప్పుడు దున్నించి యందు చామకొఱ్ఱ వేయించుచున్నారంట !!! పెద్దాపురపుకోటలో మహావైభవముతోఁ బరిపాలనము చేసిన వారిసంతతివారె వైరైన నాభూమిని దున్నించి చామకొఱ్ఱ వేయింప సాహసింతురా ! ఇది శత్రువుల పనికాదా ? సంస్థానము తమకుఁ జెందలేదు కనుక గదా వీరీ సాహసమునకుఁ గడంగిరనరా? వీరు సంస్థానార్థమై జరిగిన వ్యాజ్యములో నోడిపోయిరి కావునను వీరి శత్రుపక్షమువారు ప్రభువులైరి కనుకను గోటభూమి దున్నించుటకుఁ దమకు లభ్యమైనందులకు వీరు సంతసించుచున్నారు. వీరికి సంస్థానమునందున్న యభిమానమును దెల్పుటకీ యంశమే చాలును. మనలో పొగతాగినంగాని పగతీరదను సామెతకలదు. అనఁగా శత్రుని నివాసస్థలమును స్వాధీనముచేసికొని దానిని దున్నించి యందు పొగతోట వేయించి యందుఁ బుట్టిన పొగాకుతోఁ జుట్టలు చుట్టించి వానింగాల్చువఱకుఁ బగ దీరదని దీనిభావము. ఆ సామెతను వీరు సార్థకముచేసిరి. మొదటికూర్పులో ఈకోటభూమి యిప్పుడు వ్యవసాయమున కుపయోగపడుచున్నదని వ్రాసి యిది తమకే తప్పుగాఁ దోఁచుటచేతఁ గాఁబోలు రెండవకూర్పున నావాక్యమును దీసివేసిరి ! పీఠికలోని వాక్యమును దీయించి వేసినను గోటభూమిలో వీరిప్పుడు చేయించుచున్న దావ్యవసాయమే.

వీరు ప్రభు కుటుంబము లోనివారనుటకు సందియము లేదు గాని దానిని రుజువుచేసికొన చేసిన ప్రయత్నములు సరిగ లేవు సంస్థాన పరిపాలనము లభించినవారు తమశాఖలోఁ గాన్పింపరు. వీరిలో నెవరికిని సంస్థానము కానరాదు. అయినను దమశాఖలోనివారే ధరాధిపత్యము చేసిరని తెల్ప వీరు విచిత్రములగు ప్రయత్నములు చేసిరి.

పెద్దాపురసంస్థాన సంపాదనమునకుఁ బూర్వమె తమశాఖ విడిపోయినది. కాన దాము ప్రభువుల మనుకొనుటకు నీసంస్థానమును నమ్మిన లాభములేదని యెంచి రెండవకూర్పులో వేఱొక త్రోవద్రొక్కిరి. తమముత్తాతగారగు వేంకటజగపతి రాజుగారి తాతగారు నరసరాజుగారనువారొకరు కలరు. వీరింగూర్చి వ్రాయుచో మొదటికూర్పున శ్రీరాజాయను బిరుదము వాడియుండలేదు. రెండవకూర్పున వీరికి శ్రీరాజాయనుబిరుదమును వేసి దానికొక నూత్నోపపత్తిని గలిగించిరి. అదియేదియనిన ఫ్రెంచిగవర్నరగు బుస్సీదొరవారు శ్రీకాకుళపు సర్కారులోనున్న రాజులనందఱ రాజమహేంద్రపురమునకు రప్పింపవలసినదని హైజరు జంగునకు నుత్తరవు నీయఁగా నాతని లేఖలననుసరించి వచ్చిన రాజుల పేరులు రంగారాయ చరిత్రమునం దిట్లీయఁబడి యున్నవి:—

ఉ. పాయనివేడ్క విద్విషద ♦ పాయ కరాయతబాహుశౌర్య లా
పాయక రాయఁడుం గిమిడి ♦ పట్టణపుం బృథివీశ్వరుండు నా
రాయణదేవుఁడున్ నరస ♦ రాజు మఱింగొలుగొండమన్నెవు
రాయఁడు నాదిగా గలధ ♦ రావరులందఱు వచ్చిరత్తఱిన్.

ఇందులో నరసరాజనుపదముండుటనుగని వారినిదముముత్తాతగారి తాతగారిక్రింద మనచరిత్రకారులు మంత్రించి వైచిరి. మొదటికూర్పునందును నీపద్య ముదాహరింపఁబడియున్నది గాని యప్పటికి వీరికాపదవినిచ్చు నుపాయము తోఁచలేదు. ఇది యసంగతము. ఇందున్న వారలెల్లరును దేశాధిపతులు. ఇందువర్ణింపఁబడిన నరసరాజుగారు తమవంశస్థులని తెల్పుటకాధారము లేవియు లేవు. నరసరాజుగార్లనేకులు గలరు. ఇట్టినిరాధారపువ్రాఁతలు వ్రాయుటచేత వీరికి నాత్మస్తుతియందుఁ దమి హెచ్చుగాఁగలదని చెప్పవలసివచ్చుచున్నది. తమ కుదిటిలోఁగూడ ఖ్యాతి తమకుటుంబమునకున్నంత తమ పితృవ్యకుటుంబమునకుఁగూడ

నుండుటకు వీరంగీకరింపరనితోఁచుచున్నది. ఏమనఁ దమ ముత్తాతగారగు
వేంకట జగపతిరాజుగారికిని దమతాతగారగు రాయజగపతిరాజుగారికిని
దమతండ్రిగారగు నారాయణజగపతి రాజుగారికిని శ్రీరాజాయను బిరుద
మును వాడిరి కాని తమతండ్రిగారిసోదరులఁజెప్పవలసి వచ్చినప్పుడు వా
రికెవరికిని శ్రీరాజాయను బిరుదమును వాడియుండలేదు. వీరిపితృవ్యులు
మూవురు. వారికెవరికిని శ్రీరాజాబిరుదము లేదు. తమ తండ్రిగారికిమా
త్రమే కలదు. పెక్కేల? ఈరీతిగా స్వోత్కర్షాసక్తి వీరిని గొంతవఱకు
సత్యచరిత్రయును వ్రాయనిచ్చినదిగాదు. మూఁడవకూర్పునందైన వీరీ
లోపములఁ దీర్చుకొందురుగాక. ఈవ్రాఁతలు గ్రంథకర్తగారికిఁ గొం
త వెగటుగాఁ గాన్పింపవచ్చునుగాని వారి యభ్యుదయమును గోరువా
రెల్లవారిలోపములు కప్పిపెట్టక స్పష్టపఱపఁదగినదిగాన నేనిం దుగ్గడించి
నాఁడను. మొత్తముమీఁద వీరిగ్రంథము బహువిశేషములవెల్లడించి
లోకోపకార మొనర్చుచున్నదనుటకు సందియములేదు. నేను వీరి
గ్రంథముపై విమర్శనము వ్రాయుటకుఁ గారణము పైలోపములు
మాత్రమే కావు. పెద్దపనిని నెత్తిపైఁబెట్టుకొని యనేకాంశముల
వ్రాయుసందర్భములోఁ గొన్నియంశములు తమకుఁ దెలియరాకుండుట
నో పరాకుననో వీరు విడిచి యుండిరి.

చినవెంకటాద్రిరాజుగారి శాఖ.

ఒక యుదాహరణము నిచ్చెదను. ఒక గొప్పలోపమును మనచ
రిత్రకారులు చేసిరి. అది సత్యచరిత్రకు గొప్పనష్టమును జేయుచున్నది.
సంస్థానమును సంపాదించిన చతుర్భుజ తిమ్మరాజు బహద్దరుగారి
తాతగారి నవతియన్నగారగు సింగరాజుగారిశాఖ తమది. కానఁ
దమ దీసంస్థానపురుషులకు దూరపుశాఖ. అయినను దమశాఖనంతను
వంశవృక్షములో నతివివరముగా నిచ్చుకొని చారిత్రములోఁ దమశాఖం

గూర్చి విపులముగా వ్రాసికొనిరి. దూరపుశాఖయైన నేమి దగ్గరశాఖయై
ననేమి వత్సవాయశాఖయే గనుక తమశాఖనుగూర్చి తామువ్రాసికొం
దురుగాక. దానఁ దప్పు లేదుగాని వత్సవాయ సంస్థానచారిత్రము వ్రా
సినను బెద్దాపురసంస్థాన చారిత్రమును వ్రాసినను వత్సవాయకుటుంబచ
రిత్రమును వ్రాసినను గూడ ముఖ్యముగాఁ బ్రశంసింపవలసిన వత్సవాయ
శాఖయొకటి కలదు. ఆశాఖవత్సవాయకులమునకును వత్సవాయసంస్థాన
ములకును విశేషించి పెద్దాపుర సంస్థానమునకును వన్నెయును వాసియును
దెచ్చినశాఖ. వన్నెయును వాసియును దెచ్చుటయే కాదు. పెద్దాపురసం
స్థానమును నిలువఁబెట్టినశాఖ. ఆశాఖవారు సంస్థాన మిక్కట్టులపాలైన
ప్పుడెల్లఁ దగుసాహాయ్య మొనర్చిరి. తుదకు 4 వ తిమ్మజగపతిరాజు బ
హద్దరుగారు శత్రువుల చేతులలోఁ జిక్కినప్పు డీశాఖవారె నడుముక
ట్టుకొని శత్రువులతోఁ బోరాడి చెఱనుండి విడిపించి తెచ్చి వారిరాజ్య
ము వారికిఁ దక్కునట్లుచేసిరి. తాము స్వయముగా సంస్థానమును సం
పాదించుకొనిరి. సుకృతులనంది విద్యాపోషణము గావించి సప్తసంతాన
ముల నిలిపి కీర్తిచంద్రికల దిగంతముల వ్యాపింపఁజేసిరి. తోడివారిలో
మెప్పునందిరి. ఈశాఖవారిపేరును దలపెట్టిన రాచవారెల్లరును జా
లగౌరవప్రపత్తులను దెల్పు నుత్సాహమును బొందుదురు. ఈశాఖవారి
మూలముగా వత్సవాయకులము ఘనత చాలవృద్ధిజెందినదని చెప్ప
దురు. అట్టిశాఖారాజముంగూర్చి మనచరిత్రకారులు వంశవృక్షమునం
గానిచరిత్రమునంగాని యొక్కయక్కరమైన వ్రాసియుండలేదు. ఆశాఖ
సంస్థానసంపాదకుల కత్యంత సన్నిహితమైనశాఖ. శేషధర్మములును రా
మవిలాసమును గూడ విశేషముగా వర్ణించినశాఖ. అట్టిదానిని వీరువద
లివేసిరి. ఆశాఖ సంస్థానసంపాదకులగు చతుర్భుజ తిమ్మరాజుగారి పిన
తండ్రిగారగు చినవేంకటాద్రి రాజుగారిశాఖ. సుమనఃప్రదంబైనశాఖ.
సత్ఫలములనిచ్చినశాఖ. ఆకులపాటులేనిశాఖ. అత్యున్నతినందినశాఖ.ద్వి

జనసంతతుల కాశ్రయంబైనశాఖ. ప్రజలకు నిలువ నీడనిచ్చిన శాఖ. ఈశాఖనుగూర్చి వీరేమియును వ్రాసియుండలేదు. అంతటితో పోలేదు. ఈశాఖలోని ప్రముఖులలో నొక్కరగు శ్రీజగ్గరాజుగారిని గూర్చి కారణాంతరమున ముచ్చటింపవలసివచ్చి ముచ్చటించుటలో "వేంకటరాజపుత్రుఁడగు జగ్గరాజునకు" అని మాత్రము వ్రాసిరి. తమవారెల్లరు శ్రీరాజాలే—వారెల్లరును జగపతులే కాని ఈశాఖలోనివారు "గార" ను నక్షరద్వయమునకైనఁ దగియుండలేదు. ఇది పెద్దవింత. ఇది నేను జేసిన యాక్షేపణము కాదు. లోకులు చెప్పుకొనుచున్న దానినే నిందుదాహరించితిని.

వెండియు వీరు రాజ్యపరిపాలనముచేసినవారి శాఖలో జనించిన వారింగూర్చి ముచ్చటింపవలసి వచ్చినప్పు డేకవచన ప్రయోగమును జేయుచువచ్చిరి. తమవంశజులనుగూర్చి ముచ్చటింపవలసి వచ్చినప్పుడు మాత్రమెచ్చటను నణుమాత్రమైన ప్రమాదములేకపోయినది.

ఇట్టిదోషములనేకములున్నవి. గ్రంథవిస్తర భీతిచే నింతటితోఁ గట్టిపెట్టుచున్నాను.

ఇట్టిలోపముల నన్నిటిని దిద్దివేయుటకును వీరు వ్రాయకవిడిచిన విశేషముల వ్రాయుటకును బ్రమాదముల సవరించుటకును మఱియును పెద్దాపురసంస్థాన చరిత్రమున కిదియొక యనుబంధముగా నుండుటకును నేను దీనిని వ్రాయుచుంటిని.

నా వ్రాసినదానియందును ననేకలోపము లుండవచ్చును. చరిత్రాంశముల సంపాదింప నేనును బాటుపడుచున్నాను. ఇఁక లభింపం బోవుసంగతులనుబట్టియును విమర్శకులుచేయు విమర్శనములనుబట్టియు నుసవరించుకొనవలసివచ్చువిషయముల రెండవకూర్పున సవరించుకొందును. ఈవిషయములో విద్వాంసులు నాకుఁ దోడ్పడుదురుగాక.

కాశీభట్ట బ్రహ్మయ్య.

ఉపోద్ఘాతము.

దోషములఁ దొలఁగించి గుణముల వృద్ధిపఱచి లోకమున నాగరకతను వెలయించు సాధనములలోఁ జరిత్రములు ప్రథమ గణ్యములు కావుననే ప్రాజ్ఞులు సుపురుషచారిత్రోదాహరణము ముఖ్యమని నుడివియుండిరి. "పుణ్యశ్లోకస్య చారిత్ర ముదాహరణ మర్హతి" అని ప్రతాపరుద్రీయకారుఁడు వ్రాసియున్నాఁడు. కాఁబట్టియె సుపురుషచారిత్రశ్రవణము నొక గొప్పవిశేషముగాఁ బ్రాచీనులీక్రిందిరీతిని వర్ణించిరి.

"శ్లో॥ పరివడ్ఢఇవిణ్ణాణం సంభావిజ్జ ఇజసో నిసప్పంది గుణా
సువ్వ ఇసు పురుసచరిఅంకింతజ్జేణణహారంతి కవ్వాళావా."

సుపురుష చరిత్రము వినఁబడునుగానఁ గావ్య మవశ్యముగాఁ బఠింపఁ దగినదనియు నయ్యది కల్యాణ ప్రదమనియు దీనిభావము. మఱియును నుత్తమపురుష చారిత్రవర్ణనములేని కావ్యములెంతరసవంతములైనను బఠనార్హములేకావని మనవారు నిషేధించిరి. కావుననేప్రతాపరుద్రీయకారుఁ డిట్లువ్రాసియున్నాఁడు.

"యత్రపునరుత్తమపురుషచరితం ననిబధ్యతే తత్కావ్యం పరిత్యాజ్యమేవ."

మఱియును భారతరామాయణాదుల కమితవ్యాప్తి కలుగుటకుఁ గారణ మందుమహాపురుషుల చరిత్రములు వర్ణింపఁబడుటయే యని కోవిదులు నుడివియున్నారు.

"మహాభారతాదీనామపి మహాపురుషవర్ణనపరతయైవ విశ్వాతిశాయిత్వమ్" అని ప్రతాపరుద్రీయకారుఁడు నుడివియున్నాఁడు.

ఇంకను దండి చారిత్రము లాదిరాజయశోబింబముల ప్రదర్శనము కావించుననియు నయ్యవి వారు సన్నిధిని లేకున్నను నశింపవనియు నిట్లు చెప్పియున్నాఁడు.

“శ్లో॥ ఆదిరాజ యశోబింబ మాదర్శం ప్రాప్యవాఙ్మయం।
తేషామసన్నిధానేపి నస్వయం పశ్యనశ్యతి.”

వంశానుచరితము పురాణలక్షములలో నొక్కటిగాఁ జెప్పఁబడి యున్నది.

ఇవి యన్నియు నుత్తమపురుష చారిత్రము లవశ్యపఠనీయ లనియు శ్రేయోదాయకములనియు బోధించుచున్నవి.

ఉత్తమ పురుష చారిత్రము లవశ్యపఠనీయములని తెలిసికొని యున్నాముగాన నిఁక నాయుత్తమ పురుషలక్షణములేవో తెలిసి కొందము.

గ్రంథములందు వర్ణింపఁబడఁదగుపురుషులందుండవలసిన లక్షణములను గూర్చి పెద్దలిట్లు వ్రాసియున్నారు.

శ్లో. మహాకులీనతౌజ్వల్యం మహాభాగ్యముదారతా।
తేజస్వితా విదగ్ధత్వం ధార్మికత్వాదయోగుణాః.

“శ్లో ఆదిగ్రహణా న్మహామహిమత్వ పాండిత్యప్రభృతయః”
ప్రభృతిశబ్దముచేత ప్రతాపసంపన్నత్వాలు గ్రాహ్యములు.

వీనింబట్టి (1) మహాకులీనత్వము (2) ఔజ్వల్యము (3) మహాభాగ్యము(4) ఉదారత (5) తేజస్వితి (6) విదగ్ధత్వము (7) ధార్మికత్వము (8) మహామహిమత్వము (9) పాండిత్యము నుత్తమపురుషలక్షములలో ముఖ్యములు కాన నీగుణరత్నములు పెద్దాపురసంస్థానఖనియందెంతవఱకున్నవో విచారించుకొందము.

(1) మహాకులీనత్వము.

పెద్దాపుర సంస్థానమును బరిపాలించిన వత్సవాయవంశము శ్రీరామాదిమహాపురుషుల జననముచేఁ బవిత్రమైన సూర్యవంశమై యున్నది. ఈసంగతిని శేషధర్మము లిట్లు వ్యక్తీకరించుచున్నవి.

“ గీ॥ అందు జనియించె జానకీ ప్రాణవిభుఁడు
సకలదేవమునిస్తోమ సన్నుతుండు
ఘోర దైతేయ గర్వాంధకార హేళి
రామచంద్రుండు జగదేక రక్షకుండు ”

కానఁ బెద్దాపుర సంస్థానాధిపులందు మహాకులీనత్వము కలదనుటకు సందియ మెంతమాత్రమును లేదు. మహాకులమునఁ బుట్టినవారియందు జన్మవిశేషముంబట్టి యుత్తమగుణములుండును. క్రొత్తగా వైభవముపట్టినవారివలె వీరు కులాచారధర్మాదులనుండి తొలఁగి నీచకార్యములఁ జేయఁ బాల్పడఁజాలరు. కాన మహాకులీనత్వ మొకయుత్తమ గుణము.

(2) జౌజ్జ్వల్యము.

రూపసంపన్న దేహత్వ మౌజ్జ్వల్యము. ఇయ్యది యీసంస్థానాధిపతులందుఁ గలదని పెద్దాపుర సంస్థానచారిత్రమునందు నీయఁబడిన ప్రతిబింబపటములే చాటుచున్నవి. “ రూప మేవాస్యమహిమానం వ్యాచష్టే” అని వేదములు ఘోషించుచున్నవి. కాన రూపసంపదయును నుత్తమపురుషలక్షణములలో నొక్కటియై యున్నది.

(3) మహాభాగ్యము.

విశ్వంభరాధిపత్యము మహాభాగ్యము. ఇట్టి మహాభాగ్యము పెద్దాపురాధిపతులందుఁ గలదనుటకు సందియ మింతయును లేదు. ఈ

ప్రభువులు సార్వభౌమబిరుదములు కలవారై యుండిరి. తిమ్మజగపతిరాజుబహద్దరుగారికి సార్వభౌమబిరుద మున్నట్లు చరిత్రకారులె వ్రాసియున్నారు. ఈప్రాంతముల నింతపెద్ద సంస్థానము మఱొండులేదు. ఈసంస్థానవైభవమును విజయనగరమహారాజులగు శ్రీ విజయరామరాజు బహద్దరుగారిట్లు వర్ణించి యుండిరి.

"శ్లో. అంభోజంకలయన్ సదృక్షమవనే సాహిత్యరీత్యాం దృశో
ర్మాంధాతారమపారసంపది మహాభావే యశోరాశిషు
శత్రూణాం పురభంజనే ధృతిగుణే కించోరగేంద్రం మతి
ప్రాగల్భ్యే ప్రతిభాతి తిమ్మనృపతిః పాకాహితప్రాభవః"

మహారాజులు కూడ వర్ణింపఁదగిన భాగ్యమే మహాభాగ్యము కదా. ఈసంస్థానముయొక్క రాఁబడి 4 వ రాయజగతిరాజు బహద్దరుగారి కాలములో 11,08,068 రూపాయులు.

వీరి మహాభాగ్యముఁ దెల్పు తెలుఁగుపద్యము నొకదాని నీక్రింద నిచ్చుచున్నాను. సార్వభౌమ తిమ్మజగపతిరాజు బహద్దరుగారినిగూర్చి రామవిలాసమునం దిట్లున్నది.

చ. "కరులతిమందబుద్ధు లురగప్రభుఁడున్కుటిలప్రచారుఁ డా
గిరులు మృదుత్వహీనములు కేవలతీవ్రుఁడు ఘృణినాథుఁ డీ
విరసులఁబొందుచాలునని వేడుకజేరెధరాలతాంగి సు
స్థిరగుణశాలి వత్సవయ తిమ్మనృపాలు విలాసమన్మథున్."

భూసతిచే వరింపఁబడినవారిదే మహాభాగ్యముకదా.

పెద్దాపుర సంస్థానమునందలి ముఠాల వివరణము.

ఇది వత్సవాయ రాయజగపతిరాజు బహద్దరుగారి కాలమునాటి స్థితి.
ఇందు ముఠాలు పేష్కషు నీయఁబడినవి.

1	బిక్కవోలు	...	60,732	31	భీమనపల్లి	...	5,392
2	నగరము	...	44,1(9	32	తాటిపాక	...	5,083
3	ర్యాలి	...	43,766	33	రఘుదేవపురము	...	4,152
4	వడిశలేరు	...	38,493	34	ఏనుగుపల్లి	...	4,075
5	వెలుగుబంద	...	38,140	35	మునుగాల	...	3,780
6	కడలి	...	36,671	36	వీరవల్లిపాలెము	...	3,537
7	జగ్గంపేట	...	33,211	37	తంటికొండ	...	3,400
8	దొడ్డిపట్ల	...	32,559	38	దొంతమూరు	...	3,248
9	పెద్దాపురము	...	31,405	39	ఇంజరం	...	3,222
10	వీరవరము	...	26,876	40	చినకొండేపూడి	...	3,092
11	ముంగండ	...	24,703	41	కోటి	...	2,953
12	కిలశంపూడి	...	23,336	42	పల్లెపాలెము	...	2,814
13	వాకతిప్ప	...	22,006	43	అండ్రంగి	...	2,583
14	పలివెల	...	19,241	44	పెదకొండేపూడి	...	2,470
15	గోపాలపురము	...	18,540	45	క్రాప	...	2,386
16	లింగంపర్తి	...	18,529	46	నంగవరము	...	2,126
17	కాపవరము	...	16,190	47	మునికోడలి	...	2,106
18	కోలంక (1)	...	14,353	48	బొల్లెద్దుపాలెము	...	2,070
19	కోలంక (2)	...	13,843	49	నాగుపిల్లి	...	2,025
20	అయినవిల్లి	...	12,373	50	ముగ్గుళ్ళ	...	2,018
21	శేకి	...	12,243	51	రాయవరము	...	1,998
22	గొల్లప్రోలు	...	11,673	52	రాపాక	...	1,995
23	కేశనకుర్రు	...	11,558	53	పినపళ్ళ	...	1,829
24	మురారి	...	11,370	54	అనాతవరము	...	1,764
25	తాణేలంక	...	11,061	55	పన్నె చింతలపూడి	...	1,747
26	ముమ్మిడివరము	...	9,050	56	మాగాము	...	1,635
27	కపిలేశ్వరపురము	...	8,778	57	విలసవిల్లి	...	964
28	కందికుప్ప	..	6,786	58	పోతుకుర్రు	...	911
29	మల్లెపల్లి	...	6,096	59	సూరసాని యేనాము	...	529
30	గోపవరము	...	6,055	60	ముంగండపల్లి	..	504

సంస్థానముయొక్క విరివికూడ దీనింబట్టి తేలఁగలదు. ఇట్టి సంస్థానము మహాభాగ్యము కలదనుటకు సందియము లేదు. ఇంతియే కాక వీరి యధికారమునకు లోఁబడి వీరికిఁ గప్పము చెల్లించు సామంతమండలములు కూడఁ గలవు.

ఈ యంశమును రామవిలాసకారుఁ డిట్లు చెప్పియున్నాఁడు:—

మ. ధరణీనాథ మహోపహార బహువేదండాళి గండస్రవ
ద్వరసప్తచ్ఛద గుచ్ఛగంధ విలసద్దానాంబుధారార్ద్రమై
సిరికిం బ్రాపయి వత్సవాయకులజ శ్రీతిమ్మరాజేంద్ర భా
స్వర సంసద్భవనాంగణంబు తనరుఁ సామంతసంసేవ్యమై.

కోటపల్లి, జడ్డంగి, రంప లోనగు సామంతసంస్థానము లనేకములు వీరికింద నుండెడివి. పిఠాపురము మున్నగు సంస్థానములు కూడఁ గొంతకాలము వీరియధికారమునకు లోఁబడి యుండెడివి. కాన మహాభాగ్య సమేతత్వము వీరియందుఁ బూర్ణముగా నున్నది.

4. ఉదారత.

ఈ సంస్థానమువా రుదారతకుఁ బేరుపడిరి. వీరు సప్తసంతానములను నిలిపిరి. అనేక మహాదానములు చేసిరి. ఇంతయేల వీరు సూర్యకులసంభూతులు కదా. ఈ కులమువారి కుదారత ప్రధానలక్షణము. కావుననే సూర్యకులమును వర్ణించుచు కాళిదాసు రఘువంశములో నిట్లు స్తుతించియున్నాఁడు:—

"శ్లో. త్యాగాయ సంభృతార్థానాం
సత్యాయ మితభాషిణాం
యశసే విజిగీషూణాం
ప్రజాయై గృహమేధినామ్.

దీనివెనుకటి పుటలో నీస్థానము సందలి ముఠాల వివరమును నిచ్చియున్నాను.

ఇట్టియుత్తమ కులమునఁ బుట్టిన యీసంస్థానాధిపతులు మహావిద్వాంసులై విద్యలందాదరముకలిగి విద్వాంసుల కనేకాగ్రహారముల నిచ్చియున్నారు. వానిపట్టిక నీక్రింద నిచ్చుచున్నాఁడను.

అగ్రహారములవివరము (ఇదిసంపూర్ణపట్టిక కాదు.)

అగ్రహారము.		ఇచ్చినప్రభువు.	కాలము.
1. అంబికపల్ల్యగ్రహారము		శ్రీ రాజావత్సవాయి చతుర్భుజ తిమ్మరాజు బహద్దరు గారు.	16 వ శతాబ్దము. ,,
2. అండ్రంగి	,,	శ్రీ రాయజగపతిబహద్దరు గారు	17 వ ,,
3. చిఱుతపూడి	,,	,, జగపతి రాజుబహద్దరు గారు	18 ,,
4. వ్యాఘ్రేశ్వరము	,,	,, రాఘవరాజుబహద్దరు గారు	,,
5. మాచవరము	,,	,, తిమ్మజగపతిమహారాజు గారు	,,
6. రావిపాడు	,,	,,	,,
7. గున్నేపల్లి	,,	,,	,,
8. ఈదరపల్లి	,,	,,	,,
9. ముంగండ	,,	,,	,,
10. వక్కలంక	,,	,,	,,
11. నందంపూడి	,,	,,	,,
12. కాఱుపల్లి	,,	,,	,,
13. సిట్టిపల్లి	,,	,,	,,
14. * ఊడుమూడి	,,	,,	,,
15. సాకుర్రు	,,	,, లక్ష్మీనరసయ్యమ్మ దేవి గారు.	19 వ శతాబ్దము.
16. అచ్యుతాపురము	,,	,, జగన్నాథజగపతి రాజు బహద్దరు గారు	19 వ శతాబ్దము.

* ఈ అగ్రహారమిప్పుడు సాగుటలేదు.

వీరు విద్యానిధులకుఁ జేసిన భూదానములకు మితిలేదు. వీరిభూదానవిశేషమును వర్ణించుశ్లోకరాజమొకటి గలదు. దానినీక్రింద నిచ్చుచున్నాను.

శ్లో. క్షేత్రిందాశరథిః ఖిలం నిజపదస్పర్శేన దోషోజ్ఝితం
తర్కజ్ఞస్యచ గౌతమీతటజుషో విప్రస్యసప్రీత్యదాత్
గోదాసప్తకతీరసంతతజుషాంషడ్దర్శనీదర్శినాం
శ్రీతిమ్మక్షితిపోఖిలం నిజకరస్పర్శేన దత్తేనిశమ్.

వీరియుదారత యొక్క భూసురులయెడల మాత్రమేకాక భూవరులయెడలఁ గూడ నడచినది. వీరు పిఠాపురసంస్థానము వారికిఁ గూడఁ గొన్నిగ్రామముల నొసంగిరి. రాజబంధువులయెడలను జాల యౌదార్యమును జూపిరి. మఱియును వీరు బాపలకును భూపులకును వినియోగించు నౌదార్యము మాత్రమేకాక సర్వసామాన్యముగా దేశ దేశములంగల కాపులకెల్ల వినియోగించు నౌదార్యముచేతఁ గూడ శోభించిరి. వీరు పెట్టించిన సత్రములు వీరియుదారత్వమును వేనోళ్ళఁ జాటుచున్నవి. చదువరుల యుపయోగార్థమై సత్రముల పట్టిక నీక్రింద నిచ్చుచున్నాఁడను.

సత్రము.	పెట్టించినవారు.	కాలము.
1. పెద్దాపురసత్రము	శ్రీవత్సవాయి బుచ్చిసీతయ్యమ్మ దేవిగారు.	18 వ శతాబ్దము.
2. ఒంటిమామిడి, ధర్మవరము	,,	,,
3. గొల్లలమామిడాడ *	,, జగన్నాధరాజుబహద్దరుగారు.	,,
4. కాశీ ♦	,,	,,
5. రాజమహేంద్రవరము	,,	,,
6. తుని	,, వేంకటసింహాద్రిజగపతి ,, రాజుబహద్దరుగారు	,, 19 వ శతాబ్దము.
7. వెనుకపాక	,, రామరాజు గారు	19 వ శతాబ్దము.
8. కట్టమూరు	యువరాజు రాఘవరాజు బహద్దరుగారు.	

♦ మృష్టాన్నసత్రంబు లీశ్వరప్రీతి గాఁ గల్పించె నేరాజు కాశిలోన:-రామవిలాసము
* లలితసాహిత్య గొల్లలమామిడాడలో నిల్పె తెరికుల నిమ్మిబోచె. ,,

వీనిలోఁ బెద్దాపురసత్రమును నొంటిమామిడి సత్రమును తుని సత్రమును నగ్రగణ్యములు. ఇప్పటికిని నిరాఘాటముగా సాగుచున్నవి. ఇయ్యవి లోకప్రసిద్ధములు. వీనిలోఁ బెద్దాపురసత్రముక్రింద 366 యకరముల 67 సెంట్లభూమియును నొంటిమామిడి సత్రముక్రింద 244 యకరముల 75 సెంట్లభూమియును గలవు. పెద్దాపురసత్ర మొక రాజమందిరమని చెప్పఁదగినదిగాని సామాన్యగృహముకాదు. ఇందు సర్వవర్ణములవారికిని విందనఁదగురీతి భోజనము లభించును. తుని సత్రము విషయములోఁ బ్రతివత్సరమును నాలుగువేల రూప్యములు వినియోగింపఁబడుచున్నవి.

5. ధార్మికత్వము.

ధర్మైకాయత్త చిత్తత్వము ధార్మికత్వము. ఇది యీవంశము వారియందు మొదుగాఁ గలదు. ఈక్రిందివిషయములు వీరిధార్మికత్వమును వెల్లడించుచున్నవి.

వీరుకట్టించిన యాలయములు.

వీరు కట్టించిన యాలయములు చాలకలవు. వానిలో నాయెఱింగినంతవఱకు క్రింది పట్టికలో నిచ్చుచున్నాఁడను.

గుడులు మంటపములు మున్నగునవి.	కట్టించినతావు.	కట్టించినవారు.
1. నరసింహస్వామియాలయము	పెద్దాపురము	శ్రీ రాజా వత్సవాయచతుర్భుజతిమ్మరాజుబహద్దరుగారు.
2. జనార్దనస్వామి	ధనశ్శిరి	,,
3. శ్రీరామాలయము	కట్టమూరు	,, రాయజగపతిరాజుగారు ,,
4. వ్యాఘ్రేశ్వరాలయము	వ్యాఘ్రేశ్వరము	,, జగన్నాధరాజుగారు ,,
5. ధర్మవరశివాలయము	ధర్మవరము	,, పాపయరాజుగారు ,,
6. నృసింహస్వామిప్రాసాదము	పుట్టకొండ	,, కస్తూరిరంగరాజుగారు ,,
7. లింగేశ్వరాలయమంటపములు	బిక్కవోలు	డిటో.
8. వెంకటేశ్వరాలయము	పెద్దాడ	డిటో.
9. వేణుగోపాలస్వామిఆలయము	తుని	,, జోగిరాజుగారు ,,
10. మదనగోపాలస్వామికోవెల	మోడేకుర్రు	,, వెంకటపతిరాజుగారు ,,

వీరువేయించిన తోటలు.

తావు.	స్థాపించినప్రభువు.	కాలము.
1. తిరుపతి	శ్రీ రాజావత్సవాయ చతుర్భుజతిమ్మ రాజుబహద్దరుగారు	16 వ శతాబ్దము
2. పుట్టకొండ	,,	,,
3. ఊలపల్లి	,,	,,
4. పుట్టకొండ	,, రాయ జగపతిరాజు ,,	17 వ శతాబ్దము
5. కాండ్రకోట	,,	,,
6. గొల్లలమామిడాడ	,, కస్తూరిరంగ ,,	,,
7. పుట్టకొండ	,, జగన్నాథ ,,	,,
8. పెద్దాపురము	,, తిమ్మజగపతిరాజుబహద్దరుగారు	18 ,,
9. ప్రత్తిపాడు	,, పాపయరాజుగారు	,,
10. మోడేకుఱ్ఱు	,, వెంకటపతిరాజుగారు	19 ,,
11. పుల్లేటికుర్రు జగ్గన్నతోట	,, జగన్నాధరాజుగారు	17 వ శతాబ్దము
12. తుని	,, జోగిరాజుగారు	18 ,,
13. భీమవరపుకోట	,,	,,
14. పోలవరము	,,	,,
15 పెద్దాపురము	,, బుచ్చిసీతయ్యమ్మదేవిగారు	,,
16. తుని	,, సూర్యనారాయణజగపతిరాజుబహద్దరుగారు	19 ,,
17. తాళ్ళూరు	,, వెంకటసింహాద్రి ,,	,,
18. గోపాలపురము	,, సూరపరాజుగారు	18 ,,

ఈవత్సవాయవారిలో పలువురు సప్తసంతానము నిలిపియున్నారు. ఇది వీరి ధార్మికత్వమును దెల్పును. వీరులోకోపకారార్థమై యనేకములగు చెరువుల త్రవ్వించిరి. వానిపట్టిక నీక్రిందనిచ్చుచున్నాను.

చెరువులపట్టిక.

చెరువు.	త్రవ్వించినప్రభువు.	ప్రదేశము.
1. తిమ్మరాజుచెరువు	శ్రీ రాజా వత్సవాయ చతుర్భుజతిమ్మ రాజు బహద్దరుగారు	చిక్కవోలు
2. రాయపరాజుచెరువు	,, రాయ ,,	కొప్పవరము
3. లింగాలచెరువు	,, కస్తూరి రంగరాజుగారు	చిక్కవోలు
4. తిరుపతిరాజు చెరువు	,, తిరుపతిరాజుగారు	పెద్దాపురము
5. కాండ్రేగులచెరువు	,, గోపరాజుగారు	కాండ్రేగుల
6. తిమ్మరాజుచెరువు	,, తిమ్మజగపతిరాజు బహద్దరుగారు	లింగంపర్తి
7. జగన్నాధసాగరము	,, సూర్యనారాయణ ,,	కోలమూరు
8. గోపాలపురపుచెరువు	,, సూరపరాజుగారు	గోపాలపురము
9. రాగమ్మచెరువు	,, రాగమ్మాదేవిగారు	రాగమ్మపేట

6. పాండిత్యము.

పెద్దాపుర సంస్థానాధిపతులందఱును జాలపండితులును పండితకవులునై యున్నారు. శ్రీ రాజా వత్సవాయ బలభద్ర జగపతిరాజు బహద్దరుగారు రామశతకమును విరచించిరి. శ్రీరాజా రాయజగపతిరాజు బహద్దరుగారు భద్రాద్రిరామశతకమును మఱికొన్ని కృతులను విరచించిరి. మూడవ తిమ్మజగపతిరాజు బహద్దరుగారు గొప్పవిద్వాంసులు కవులునై బహుదేశలిపులు బహుదేశభాషలు నేర్చి వెలసిరి. నాల్గవ తిమ్మజగపతిరాజు బహద్దరుగారును పండితకవులై విలసిల్లిరి. వీరు తాము విద్వత్కవులగుటయేగాక కవులఁబల్వుర నాదరించి చాలసుకృతులనంది సుకృతులైరి.

వత్సవాయివారందిన కృతుల వివరము.

కృతి.	కృతికర్త.	కృతిభర్త.
1. శేషధర్మములు	వెణుతురుపల్లి విశ్వనాథకవి	,, చతుర్భుజతిమ్మరాజుబహద్దరుగారు
2. హరిభక్తిసుధోదయము	...	,, రాయజగపతిరాజు ,,
3. ద్రౌపదీపరిణయము	ఏనుగు లక్ష్మణకవి	,, సార్వభౌమతిమ్మజగపతి ,,
4. కిరాతార్జునీయము	...	,, బలభద్ర ,,
5. ధ్రువచరిత్రము	...	,, జగన్నాథ 1. ,,
6. తుల్యామహాత్మ్యము	...	... 2.
7. చిత్రచమత్కారమంజరి	అణిమళ్ళ వెంకటశాస్త్రి 2	,, తిమ్మజగపతిమహారాజు ,,
8. రామవిలాసము	ఏనుగు లక్ష్మణకవి 2	,, గోపరాజుగారు
9. కువలయానందము సంస్కృతము	శ్రీ చావలి రామశాస్త్రి [గారు	,, వేంకటసింహాద్రిజగపతిరాజుబహద్దరుగారు
10. జగత్పతిసుభాషితము	శ్రీ హోతా వెంకటకృష్ణకవిగారు	...
11. ప్రభావతీప్రద్యుమ్నము నాటకము	...	...

7 తేజస్విత్వము.

జగత్ప్రకాశకత్వము తేజస్విత్వము. వత్సవాయివారు పాఠశాలల స్థాపించి జ్ఞానతేజస్సుచే దేశమునంతను ప్రకాశింపఁ జేయుచున్నారు: వీరు తునిలో నొక సంస్కృతపాఠశాలను స్థాపించిరి. హూణవిద్యను బోధించుటకై తునియందుననే యొక యున్నతపాఠశాలను స్థాపించి విద్యార్థులకుఁబలువిధములగు సదుపాయములఁ జేయుచున్నారు. కాకినాడ సంస్కృతపాఠశాలకును ఆకిరిపిల్లి కళాశాలకును జాలధనమిచ్చిరి. జ్ఞానతేజస్సును వెలయించినవారే తేజస్విత్వముకలవారుకదా. వీరాదినుండియు

విద్యలనాదరించి జ్ఞానతేజస్సును లోకమున వెలయించిరి. రామవిలాసకారుఁడిట్లు వీరి తేజస్విత్వమును వర్ణించి యున్నాఁడు. మూఁడవ తిమ్మజగపతిరాజు బహద్దరుగారినిగూర్చి వ్రాయుచు,

ఉ. " చందనసన్నిధిం దరులు సౌరభవంతములైన రీతిఁ దా
రందఱు దాతలై మెలఁగి రందఱు సంగర రంగశూరులై
రందఱు భవ్యకావ్యవిదులై నుతికెక్కిరి విక్రమాద్రిజా
నందనుఁడైన తిమ్మ నరనాథుని సన్నిధినున్న సజ్జనుల్."

వీరి తేజస్విత్వమును బ్రకటించు విశేష మింకనొకటి కలదు. వీరు తా మఖండతేజస్సుతోఁ బ్రకాశించుటయే కాక తమ సమీపమునసున్న సంస్థానాధిపతులకుఁ గూడ వారి కిక్కట్టులు వచ్చినప్పుడు సాయపడి వారిని బ్రకాశింపఁజేయుచు వచ్చిరి.

పిఠాపురమువారికిఁ దోడ్పడుట

ఒకప్పుడు పిఠాపురసంస్థానాధిపతులు దొరతనమువారికిఁ జెల్లింపవలసిన కప్పమును జెల్లింపఁజాలక చిక్కులుపడుచుండఁగా వీరాధనమును దామిచ్చి వైచి యాచిక్కును దొలఁగించిరి. మఱియును వారికి భీమవరములోనగుగ్రామములఁగూడ వీరొసంగిరి.

విజయనగరమువారికిఁ దోడ్పడుట.

వీరు విజయనగరమువారికిఁ గూడఁ బలుసారులు తోడ్పడియున్నారు. పూసపాటివారి యభివృద్ధి కడ్డువచ్చుచున్న పర్లాకోటరాజైన నరహరిదేవుని జయపురాధీశుఁ డగు విశ్వంభరదేవుని శ్రీ పూసపాటి సీతారామచంద్రరాజు బహద్దరుగారి కోరికపై మన రెండవ తిమ్మజగపతిరాజు బహద్దరుగారు యుద్ధమున నోడించి పూసపాటివారి కభ్యుదయమును గలిగించిరి. ఈ యంశమును రామవిలాసమె చాటుచున్నది.

(7) విదగ్ధత్వము.

వీరు రాజ్యతంత్రములోఁ జాల విదగ్ధులై వెలసిరి పలువురు పలువిధములగు విదగ్ధత్వములను గలిగి యుండిరి. రాయనామము కలవారెల్లరును యుద్ధవిదగ్ధులు. తిమ్మనామము కలవారెల్లరును విద్యావిదగ్ధులు. తిమ్మనామములందు యుద్ధనైపుణ్యము లేదనియు రాయనామములందు విద్యావైశద్యము లేదనియు నాతలంపు కాదు. మొత్తముమీఁద యుద్ధకౌశలమును రాయనామములును మొత్తముమీఁద విద్యానైపుణ్యమును దిమ్మనామములును గలిగియుండిరి.

మొదటి రాయజగపతిరాజు బహద్దరుగారిని గూర్చి.

“నవాబులు సాధింపఁగలేని దుర్గనికరంబుల్ లీలచే గెల్చె” నని రామవిలాసమునందుఁ జెప్పఁబడి యున్నది. మన్నెదొర లసాధ్యులై నవాబుల బాధించుచుండఁగా వారిని జయించుటకై నవాబులు శ్రీ రాయజగపతిరాజు బహద్దరుగారిని గోరఁగా వా రామన్నెదొరల నేర్పు మీఱ సాధించిరి. అందులకు సంతసించి నవాబులు వీరికి జగపతి బిరుదము నిచ్చిరి.

మూఁడవ తిమ్మజగపతిరాజు బహద్దరువారినిగూర్చి.

వీరు బహుదేశరిపులను జముపుటలో విదగ్ధత్వమును సంపాదించిరి.

శ్రీ వేంకటసింహాద్రి జగపతిరాజు బహద్దరుగారిని గూర్చి.

వీ రశ్వశిక్షాదివిద్యలలో విదగ్ధత్వము సంపాదించిరి. దొరతనము వారుకూడ వీరినేర్పును గమనించిరి.

ఇట్టి వనేకములు కలవు. ఉదాహరణమునకుఁ గొన్నిటి నిచ్చితిని.

(8) ప్రతాపసంపన్నత్వము.

వీరుపొందిన విజయములు వీరి ప్రతాపసంపన్నత్వమును వెల్లడించుచున్నవి. ఆజయముల పట్టిక నీక్రిందిపటమున నిచ్చితిని.

జయముల పట్టిక.

	జయములు.	జయమందిన ప్రభువు.	కాలము.
1	ఎఱజెల్లి వాకయొద్ద అశ్వికసైన్యమును బరిమార్చుట ...	శ్రీరాజావత్సవాయ చతుర్భుజ తిమ్మరాజు బహద్దరుగారు	16 వ శతాబ్దము.
౨	పెద్దాపుర యుద్ధవిజయము ...		
	బిక్కవోలు యుద్ధజయము ...		
	...రుపతికడ నరేంద్రసుతునిజయించుట		
	...ఉత్తరార్పు నాటను క్షత్రియవీరుల రూపుమాపుట ...		
	...మ్మయ్యగట్టు పోరునజయము ...	రాయజగపతి రాజు బహద్దరుగారు 1 ...	17 వ శతాబ్దము.
	...ంపకతోప విజయము ...		
	...రాజును జయించుట ...		
	...మ్మదు బేగునదుముట ...		
	...రసీ కాశ్వికసైన్యము నురుమాడి		
	...యలక్ష్మిని జేకొనుట ...	గోపాలరాజు బహద్దరుగారు.	
	...కోట సాధించుట ...	సార్వభౌమ తిమ్మజగపతిరాజు బహద్దరుగారు ...	
	...గరాజప్రభృతులఁ బారదోలి		
	...శ్వంభరదేవు నోడించుట ...		
	...రి దేవుని జయించుట ...		
	...ణీ కోట లగ్గలు పట్టుట ...		
	...దుకోట నేలపాల్సేయుట ...		
	పద్మ...పతిని జయించుట ...		
	జాఫ...నాయక విజయము ...	రాయజగపతి రాజు బహద్దరు గారు 11 ...	18
	నవా...రాలీని జయించుట ...	రాయజగపతి రాజు బహద్దరు గారు 111 ...	18
	పరదే...ులనెదిరిచ్చి జయించుట ...	రాఘవరాజుబహద్దరుగారు ...	18
	జేర...నాయక వ్యూహమును తల్లడిల్ల జయించుట ...		

ఇ...పుర సంస్థానప్రభువులలో మేటి.

ధక్ష...ర...ట్టిమహామహిమముగల సంస్థానచారిత్రమును వ్రాసినందులకు వారిని మెచ్చుకొనుచు గ్రంథవిమర్శనములోనికి దిగుచున్నాము

వంశవృక్ష విమర్శనము.

గ్రంథకర్తగారు తమ గ్రంథాది నిచ్చిన వంశవృక్షములోఁ గ న్నితప్పులున్నవి. గ్రంథమునందుఁ దెల్పఁబడు సంబంధములఁ జదువ లకుఁ గరతలామలకము చేయుటకు వంశవృక్షము చాల పనికివచ్చుఁ గాన ముందుగా దీనియందుఁ జేయవలసిన సవరణములను గూర్చి ప చ్ఛటించుచున్నాను.

పెద్దాపురసంస్థానము నేలిన వత్సవాయవారి వంశమును వర్ణించుటలో శేషధర్మకారుఁడు తిరుమలరాజుగారితోఁ బ్రారంభించె. వాత రామవిలాసకారుఁ డంతకుఁ బైఁగాఁ బోయి చాగి పోతర నుండి వర్ణించె. మన గ్రంథకర్తగారు ముక్త్యాలశాసనాదుల ము చేసికొని యంతకును బైఁగాఁ బోయి దుర్జయునితో వంశ నారంభించి దాని క్రింది రీతి నిచ్చిరి:—

దుర్జయుఁడు
|
ముప్పరాజు
|
దోరపరాజు
|
పోతరాజు
|
దోరపరాజు
|
(1) శ్రీ చాగి పోతరాజు గారు.

ముక్త్యాలశాసనమునం దీవంశ మిట్లు వర్ణింపఁబడినది:——

" శ్లో॥ తస్మాన్ముప్పధరాధి పాద్విభు రభూత్త్యాగాంకదోరాధిపః
తద్దోరక్షితి వల్లభాద్గుణ నిధిః పోతక్షమాధీశ్వరః
శ్రీమత్పోత నరేశ్వరా న్మనుని భాద్రాజాంబికాయా మభూ

ద్దాన నవీనభానుతన యస్త్యాగిక్షమా ధీశ్వరః
త్యాగ గుణాంకస్యదోర భూపస్య నందనః
గిపోతధరాధీశో రాజతే రాజమండలె "

దీనింబట్టి వంశవృక్షమునందలి నామము లీక్రిందిరీతి నుండఁదగును.

ముప్పరాజు
|
త్యాగి దోరపరాజు
|
పోతరాజు
|
త్యాగిరాజను త్యాగిదోరపరాజు
|
త్యాగి పోతరాజుగారు

వంశవృక్షము సరిగ వ్రాసికొనక పోవుటచేతనే " ఆంధ్రులచరిత్ర వ్రాసిన వీరభద్రరావుగారు తప్పవ్రాఁతల వ్రాసిరి. ముందు గ్రంథములో వీరభద్రరావుగారి వ్రాఁతను ఖండించుటలో మన గ్రంథకర్తగారుకూడఁ దప్పిరి. అదిగాక వంశవృక్షమును నేఁ జెప్పినరీతి నిచ్చిన నీ వంశమువారికి " త్యాగి" యను బిరుద మెప్పుడు వచ్చినదియు బోధపడును. మఱియును మన గ్రంథకర్తగారు గ్రంథములో మనుమ పోతరాజుగారిం గూర్చి ముచ్చటించిరి కాని వంశవృక్షములో వారిపే రెచ్చటను గాన్పించుట లేదు. ఈవిషయములో రామవిలాస మిట్లు తెలుపుచున్నది.

" ఉ॥ ఆనరసింహభూపతి కహర్పతి యామవతీశ తుల్యతే
జోనిధు లశ్వినీతనయ సుందరు లిద్దఱుగల్గి రాత్మజుల్
భూనుత కీర్తియామనుమ పోతమహీతలనాథ చంద్రుఁడుం
గాన ధనాగ్రగణ్యుఁడగు మాచ నృపాలుఁడు వంశవర్ధనుల్ "

ఈమనుముపోతరాజుగారుకూడ వంశవృక్షమున
సినది. ఈ విషయములో మన గ్రంథకర్తగారికి వంశవృక్ష
మూలకముగా లేకపోవుటచేతనే గ్రంథములో సరియగు వి[illegible]
యు లేకపోయిరి. సాగివంశము వత్సవాయివారి మూలమైనయనదియు సందే
హాస్పదమే యైయున్నది.

మఱియును తిరుమల రాజనందనులగు నాగరాజుగారి పుత్రు
పేరు "తిరుపతిరాజుగారని గ్రంథకర్తగారు వ్రాసిరి. వంశవృక్షము
నియూభాగము వ్రాయుటకు దమకు రామవిలాస మాధారమ
వ్రాసిరి కాని రామవిలాసమునందును శేషధర్మములందును తిప్ప[illegible]
రాజుగారు" ని తెలుపబడి యున్నదిగాని "తిరుపతిరాజుగారు" ని తె
లుపబడి యుండలేదు. ఆపద్యములు క్రింద నిచ్చుచున్నాడను:—

శేషధర్మములందు

"క॥ ఆరాజునకును మాదమ
గారికిఁ బ్రభవించె సుతుఁడు ఘనరిపుబలసం
హారి సకలార్థ రక్షా
పారీణుఁడు తిప్పరాజు ప్రాభవ మొప్పన్॥"

"గీ॥ వంశపావనుఁ డగు తిప్ప వసుమతీంద్ర॥"

రామవిలాసమునందు

"గీ॥ పరమకల్యాణి నాగ భూపాలురాణి
యమిత గుణములకుప్ప మాదప్ప గనియె
ధీరు రణరంగవీరుని దిప్ప నృపుని
నతఁడు ధర్మక్రమంబున నవని యేలె॥"

"గీ॥ వత్సవాయ తిప్ప వసుమతీశ క్షీర
జలధి చంద్రుఁడైన జగ్గ నృపతి

END OF
TITLE